అడల్ట్స్ ఓన్లీ కథ

# స్వచ్ఛంగా...

సి.వి.నరసింహాదాసు

సంక్రాంతి శలవులకి ముందు ఆఖరు రోజు క్లాసులు జరుగుతున్నాయి.

ఎలక్ట్రానిక్స్ ప్రొఫెసర్‌గారు అద్భుతంగా లెసన్‌ని విపులీకరిస్తున్నారు.

వెనుక బెంచ్‌లో కూర్చున్న నా చూపులు ముందు వరుసలో వున్న శ్రీవల్లి మీదనే వున్నాయి. ఎప్పుడూ మోడర్న్ డ్రస్సుల్లో దర్శనమిచ్చే ఆ అమ్మాయి, ఈరోజు లంగా ఓణీతో వచ్చింది. ఫర్ ఏ ఛేంజ్..అఫ్ కోర్స్..దానికి కారణం కూడా వుంది. ఈరోజు తన పుట్టినరోజు. ఏ డ్రస్‌లోనైనా అందంగానే కన్పించే తను, ఇప్పుడు అప్సరసలా అనిపిస్తోంది. అందులోనూ నేను కూర్చున్న ఏంగిల్‌లో ఆమె పైట వెనుక అందాలు కవ్విస్తున్నాయి. జాకెట్‌కి..లంగాకి మధ్య మెరుస్తున్న పొట్టభాగం పాల సంద్రం మీద ప్రతిబింబిస్తున్న నెలవంకలా వుంది..నా పద్దెనిమిది నిండిన వయసులో ఎగసి పడుతున్న ఏవేవో చిలిపి కోరికలు..చూపులతోనే ఆమెని అణువణువు తడిమేస్తూ..

కానీ ఇవన్నీ 'కావేరి' ముందు దిగదుడుపే...శ్రీవల్లిని వెనక్కి తోసేస్తూ 'కావేరి' నా కళ్ళ ముందు కదలాడింది. ఎంతమంది మోహనాంగులని చూసినా, ఎన్ని తాత్కాలిక మోహాలకి లోనైనా 'కావేరి' గుర్తుకు రాగానే నా ప్రపంచమే మారిపోతుంది.

కావేరి...

కావేరి...

కావేరి...

అవును..'కావేరి..నా నేస్తం..నా జీవం..నా సర్వస్వం'

దాదాపు ఏడాది తర్వాత ఆమెని చూడబోతున్నాను. ఈ సంక్రాంతి శలవులకి తాతగారి ఊరు వెళ్ళడానికి నాన్నగారు నిర్ణయించారు.

ఆ మాట వినగానే నాలో కట్టతెగిన సంద్రంలా ఆనందంగా..మరోవైపు పాలపొంగుపై చన్నీళ్ళు చిలకరిస్తూ ఏదో సంశయం.

ఆ సంశయానికి కారణం వుంది. చిన్నదో..పెద్దదో..నన్ను దాదాపుగా పిచ్చివాడిగా మార్చేసిన సంఘటన జరిగింది గత జనవరిలో.

ఈసారి ట్రిప్‌లో ఏం జరగబోతుందో..కావేరి ఎప్పట్లాగానే నన్ను పలకరిస్తుందా? నాతో చనువు ప్రదర్శిస్తుందా? ఏమో..లక్షలాది సందేహాలు.


రేపే ప్రయాణం. మధ్యలో కొద్దిగంటలు.

ఫలితం ఏదైనా కానీ..ఆ వూరు నాది. నేను పుట్టి పెరిగిన ఊరు..ఎలిమెంటరీ లెవెల్ నుండి ఇంటర్మీడియట్ వరకు నాకు విద్య నేర్పిన ఊరు.

స్కూలు వెనుక ప్లేగ్రౌండు, ప్రక్కవీధిలో పశువుల ఆసుపత్రి ఊరి మధ్య శివాలయం, ఊరి నానుకుని మామిడి తోపు, ఇసుక తిన్నెల చెరువుగట్టు, కొండమీద అమ్మవారి కోవెల. యింకా..ఎన్నెన్నో..ఇవన్నీ నా తీపి జ్ఞాపకాలు..

మా నేస్తాలకి నేనే లీడర్ని. ఆట పాటల్లో నెంబర్ వన్..చదువులో ప్రతి ఏడాదీ నేనే ఫస్ట్ రాంకర్ని..పంతుళ్ళకు ప్రియశిష్యుణ్ణి...

అమ్మాయిలు, అబ్బాయిలనే తేడా వుండేది కాదు..సంక్రాంతికి నెల గంట పెట్టగానే పిడకలకి పేడ పోగేయడాలు, భోగి మంటల దగ్గర ఆడిపాడటాలు,



శివరాత్రికి నెల ముందునుండే నాటకాల రిహార్సల్స్, జాగరణోత్సవాలు, గుళ్ళో హరికథలు వినడాలు...ఉగాదికి పండ్లూ పూలు సేకరించడాలు, అట్లతద్దికి ఆకతాయి తనానికి ఇళ్ళముందు పల్లేరుకాయలు జల్లడాలు, అమ్మాయిల్ని ఉయ్యాల లూపడాలు, కోతికొమ్మచ్చిలాడడాలు, గణపతి నవరాత్రులు జరపడాలు, దసరాకి పులివేషాలు, పంతుళ్ళతో కలిసి యింటింటికి తిరిగి పత్రి, పూలతో బాణాలు వేయడాలు, దీపావళి హడావుడి..యిలా ప్రతిక్షణం ఆనందదాయకంగా వుండేది.

ఈ సంబరాలన్నింటిలో నా సైదోడు కావేరి..నాకు నిక్కర్లు పొట్టయ్యే వయసొచ్చేసరికి, ఆమె గౌన్ల నుండి స్కర్ట్లకి మారింది.

నేను మొదటిసారి ఫుల్‌పాంట్ వేసుకుని, అదే ఓ ఘన కార్యంలా, ఏదో సాధించిన ఉత్సాహంతో 'కావేరి' ఇంటివైపు పరుగులు తీశాను.

నేను వెళ్ళేసరికి..ఆమె అరుగుమీద కొబ్బరాకు చాపపై..సిగ్గుల మొగ్గలా తలవొంచుకుని..

''ఇద్దరూ ఒకేసారి పెద్దమనుషులయ్యారోయ్'' అంటూ పరిహాసమాడింది అక్కడే వున్న కాంతమ్మత్త.

నా మూతిమీద అప్పుడప్పుడే మొలుస్తున్న నూనూగు మీసాలు ముసిముసిగా నవ్వుకున్నాయి.

ఏంటో..కావేరి చాలా కొత్త కొత్తగా కనిపిస్తోంది. ముఖంలో వెలుగు విస్తరించింది. నవ్వు మరింత ప్రకాశవంతమైంది. నడుములో, నడకలో ముందులేని హొయలు తోడయ్యింది.

ఆమె పైట చూస్తే సాలో రక్తం ఉరకలేసేది. చూపు చూపు కలిసిన వేళ నాలో ఏవో అసందిగ్ధ భావనలు..

ఆమెను పదే పదే చూడాలని, వీలున్నంత సమయం ఆ సన్నిధిలో గడపాలని పదే పదే అన్పించేది. నా ఆలోచనల్లో మార్పు నాకు తెలుస్తున్నా, వీలున్నంతవరకు మామూలుగా ప్రవర్తించడానికే ప్రయత్నించేవాడిని.

ఆమె మనసులో ఎలాంటి భావాలున్నాయో తెలిసేది కాదు. ఎప్పటిలాగానే చనువుగా, హుషారుగా వుండేది. ఎన్నో కబుర్లు, విశేషాలు చెప్పేది.

ఇవేవీ నా చదువు మీద ప్రభావం చూపించలేకపోయాయి. ఇంటర్లో డిస్టింక్షన్, ఎమ్‌సెట్‌లో స్టేట్ రాంకు వచ్చాయి. ఈ సంగతి తెలిసిన రోజున బహుశా 'కావేరి' నాకన్నా ఎక్కువ సరదా పడింది. వేణుగోపాలస్వామి గుళ్ళో ప్రత్యేక పూజలు చేయించింది. శివాలయం దగ్గర బిచ్చగాళ్ళకి అన్నదానం చేసింది. నా విజయాన్ని తనదిగా భావించి ఆనందోల్లాసాలలో తేలియాడింది.

నా ఇంజనీరింగ్ చదువుకోసం, అమ్మానాన్నలతో పట్నం బయల్దేరబోయే ముందు రోజు సాయంత్రం అమ్మవారి కోవెల దగ్గర కుంకుమ బొట్టు పెట్టి కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

''చదువులో నువ్వెప్పటికీ ప్రథముడిగా నిలిచి, నీ కన్న వారి పేరు, ఈ ఊరిపేరు నిలబెట్టాలి విజయ్..మొదటిసారి పట్టణంలో నివాసానికి వెళ్తున్నావ్. అదో రంగుల ప్రపంచమని విన్నాను. ఎలాంటి వ్యసనాలకి, దురలవాట్లకి, టెంప్టేషన్లకి లోనుగాకుండా యింతే స్వచ్ఛంగా, ఓ గొప్ప ఇంజనీరుగా తిరిగి రావాలని కోరుకుంటున్నాను''

ఆమె కేవలం నన్ను అభ్యర్థించింది. వాగ్దానం తీసుకోలేదు. కానీ..నేను మనసులోనే ఆమెకు మాట యిచ్చాను. ప్రమాణం చేసుకున్నాను.

అమ్మా నాన్న నాకోసం పట్నానికి మకాం మార్చారు. నాకే కొత్తలో చాలా బెంగగా వుండేది. పదే పదే కావేరి గుర్తుకొచ్చేది. శలవులు ఎప్పుడెప్పుడిస్తారా అని ఎదురుచూసేవాడ్ని. క్రమంగా చదువులో పడి బెంగ కొంత తగ్గింది.

మొదటి సంక్రాంతి సెలవులు...మధురోహల తరంగాలు..ఎగిరి మా వూళ్ళో వాలిపోయాను. వారం రోజుల శలవులు ఎలా కరిగిపోయాయో తెలీనేలేదు.

మర్నాడు ప్రయాణం.

ఆ సాయంత్రం-

కొండమీద..అమ్మవారి కోవెల దగ్గర నేను, కావేరి.

మలిసంజె వెలుగులు కావేరి ముంగురుల మీద వింతగా ప్రకాశిస్తున్నాయి.

మళ్ళీ ఎన్నాళ్ళకి కలుసుకుంటామో తెలీదు.. ఎన్నెన్నో, ఏవేవో..ఈవాళే మాట్లాడుకోవాలి. గుండెలనిండా కబుర్లు..కానీ..చిత్రంగా ఒక్కటీ గొంతు దాడటం లేదా వేళ.

అసలు మా మధ్య ఏమిటీ బంధం?

ఏం సంబంధం?

అది ప్రేమా!

అదే కావచ్చు.


లేకపోతే ఆమె నా పట్ల ప్రత్యేక అభిమానం ఎందుకు ప్రదర్శిస్తుంది. నాతో ఒంటరిగా యింత దూరం ఎందుకొస్తుంది?

మరి 'ప్రేమ'ని ప్రకటించడానికి మా యిద్దరిలో ఏ ఒక్కరూ ముందుకు రాలేదేం?

కావేరి కుడి చేతిని చేతుల్లోకి తీసుకున్నాను. ఆమె అభ్యంతర పెట్టలేదు. ఆ స్పర్శ ఎంతో హాయిగా వుంది.

ఆమె కళ్ళు అంతే నిర్మలంగా నవ్వుతున్నాయి. తెల్లని మేని ఛాయ కోటేరు నాశిక, లేత అధరాలు చిన్నగా వణుకుతున్నాయి..

ఒక శీతల పవనం విసురుకి ఆమె పైట



## అదదండీ సంగతి!

**'కజరారే కజరారే...' అనే పాట వినగానే జనాలు హుషారుగా ఈలలు వేస్తారు కదా. 'బంటీ ఔర్ బబ్లీ' సినిమాలోని ఈ పాట అంత పాపులర్ అయింది మరి. తరుణ్-ఇలియానా నటిస్తున్న తాజా తెలుగు చిత్రం హిందీలో హిట్టయిన ఈ 'బంటీ ఔర్ బబ్లీ'కి అనుసరణ అన్నట్టుగా కనిపిస్తోంది అంటున్నారు ఈ సినిమా కథ గురించి విన్నవాళ్లంతా. అభిషేక్-రాణీ ముఖర్జీల పాత్రల్ని తరుణ్-ఇలియానా ధరిస్తుంటే అమితాబ్ పాత్రని జగపతిబాబు పోషించవచ్చని తెలుస్తోంది.**

ఎగిరి ఒడిలో పడింది.

నేను .రెప్ప వేయడం మరచిపోయాను. ఊహించని అందాలు.. ఊరిస్తున్న అందాలు.. ఉచ్ఛ్వాశ నిశ్వాసాలకి లయబద్ధంగా కదులుతూ, జాకెట్ వెనుక రెండు స్వర్ణ కలశాలు.

నా శరీరం ఉద్దీప్తమైంది. మనసు ఉత్తేజితమైంది.

ఫలితం....

అందుకున్న చేత్తో ఆమెను విసురుగా నా పైకి లాక్కున్నాను. పూలచెండ్లు నా గుండెల్ని గుద్దుకున్నాయి. నా పెదవులు అమృతాన్వేషణలో పడ్డాయి.

మైకం.. మదన మైకం...

నా చెంప ఛెళ్ళుమంది.. మత్తువిడిపోయింది.

నేను తేరుకునేలోగా ఆమె కదలి వెళ్ళిపోయింది. ఏదో తెలీని సిగ్గుతో, అవమానంతో మర్నాడు పట్నం వచ్చేశాను.

నాలో లక్షల ప్రశ్నలు.. కోట్ల సందేహాలు.. కావేరి ఎందుకిలా చేసింది. ఆ చనువూ, తిరుగుళ్ళూ.. అంతా నాటకమేనా? తప్పు నాదేనా? తనకి బాధ్యత లేదా?

కావేరిని మరచిపోలేకపోతున్నాను. అనుక్షణం ఆమె జ్ఞాపకాలు వేధిస్తూనే వున్నాయి. కనులు తెరిస్తే ప్రతి కదలికలో కావేరి.. కనులు మూసుకుంటే ప్రతి కలలో కావేరి.

ఆ రోజునా శరీరంలోని వేడి అసలు చల్లారడం లేదు. పొందు కావాలి. అందాల విందు కావాలి. తనివి తీరా సరస రసాంబుధిలో తేలియాడాలి.

కళ్ళ ముందే తిరుగుతున్న కావేరి అందాలు.. అవి నా స్వంతం కావాలి.. రోజు రోజుకీ కోరిక పెరుగుతోందే తప్ప తరగడం లేదు.

ఏడాది తర్వాత మళ్ళీ ఆ వూరు.. వారం రోజుల శలవులు.. ఏం జరగనుందో?

తాతగారింట్లోకి వెళ్తూనే కావేరి అక్కడే వుండటం గమనించాను. అయితే ఆమె నా ఎదుట పడలేదు. పెరట్లో గాదె వెనుక నుండి దొంగ చూపులు విసురుతోంది.

అవును.. నా చెంప ఛెళ్ళుమనిపించిన తను ఏ ముఖంతో నా ముందుకొస్తుంది.

ఆమె రావాలని ఆశ.. వస్తే నేనెలా రియాక్ట్ కావాలన్నది సంశయం.

మధ్యాహ్నం లేగదూడకి అటుకులు తినిపిస్తుండగా ఆమె వచ్చింది. చటుక్కున నా చేతిలో ఓ చీటీ పడేసి, అంతలోనే మాయమైపోయింది.

ఆమె సందేశం...

సాయంత్రం అదే అమ్మవారికోవెల దగ్గర కలుసుకున్నాం.

ఏం మాట్లాడుకోవాలో అర్థం కావడం లేదు.

చివరికి ఆమే నిశ్శబ్దాన్ని ఛేదించింది.

''నన్ను క్షమించు విజయ్!'' నా రెండు చేతుల్లో తన ముఖాన్ని దాచుకుంది. కన్నీటి తడి అరచేతుల్ని తాకింది.

''చిన్న వయసులో స్నేహాన్నీ, యువ్వనంలో ఆరాధనగా మార్చుకుని నేను నిన్ను ప్రేమించాను విజయ్! నీతో జీవితాన్ని పంచుకోవాలని ఎన్నో కలలు గన్నాను. నువ్వు జీవితంలో ఎంతో ఉన్నతికి చేరుకోవాలని, నీ ప్రతి విజయాన్ని మనస్ఫూర్తిగా ఆస్వాదించాను. మన ప్రేమ శారీరక సుఖాలకు మించినదని ఆశించాను. నువ్వు చొరవచూపిన రోజు, నాలో కూడా కన్నె కోరికలు విచ్చుకున్నాయి.

కానీ కర్తవ్యం అంతలోనే బోధపడింది. సిగరెట్, మద్యం, మత్తు మందు, మగువ పొందు ఒకసారి రుచి చూస్తే, మనిషి రక్తం మరిగిన పులిలా మారతాడు. నేను సున్నితంగా వారించే లోగానే నువ్వు వినే స్థితిని దాటిపోయావు. లొంగకపోతే, అఘాయిత్యానికైనా పాల్పడేంత కోరిక నీ కళ్ళలో కనిపించింది. తప్పని పరిస్థితిలో.. ఆ చెంపదెబ్బ..''

చెప్పడం ఆపి, వెక్కిళ్ళు నియంత్రించుకుంది.

నన్ను చుట్టేసిన ఆమె కౌగిలిలో నేను మైనపు ముద్దలా కంపించిపోతున్నాను.

కౌగిట్లో అవకాశం...

ఏడాదిగా నన్ను పిచ్చివాడ్ని చేసిన కోరిక.. తీరే వేళ..


ఏదీ....నాలో స్పందన?

ప్రేమను గెలిపించుకోవడానికి తను ఓడిపోవడానికి సిద్ధపడిందామె మరి నేను?

కావేరి నాది.. నా స్వంతం చేసుకుంటాను. కానీ యిలా కాదు.. శాస్త్రోక్తంగా పెద్దల ఆశీస్సులతో.. మరో మూడేళ్ళ తర్వాత కావచ్చు. ఐదేళ్ళ తర్వాత కావచ్చు.

మనసు తేలిక పడింది. ఆమె నుదుట చుంబించాను. వెచ్చగా.. మా స్నేహమంత స్వచ్ఛంగా..

☆




## లావవుతున్న ప్రియ

**ప్రస్తుతం ఇటు తెలుగు, అటు తమిళంలో తెగ బిజీగా వున్న ప్రియమణికి వ్యాయామం విషయంలో అంతగా టైము దొరకడం లేదట. దాంతో మెల్ల మెల్లగా ఆమె లావు అవుతోందనేది ఆమె సన్నిహితుల ఉవాచ. ఇప్పట్లోనే తగిన జాగ్రత్త తీసుకోకుంటే బాగా నమిత వాళ్ళలాగా లావైపోతే కెరీర్‌కి నష్టమే అనేది ఎవరైనా చెబుతారు. తినడం ఎంత తగ్గించినా కాస్తంత ఎక్సర్‌సైజులు కూడా చేయాలి కదా. అప్పుడే నాజూగ్గా వుండేందుకు అవకాశం వుంటుంది. మరి ప్రియమణి ఆలోచనేమిటో!**

